నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 04 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# మైలవరం దక్షిణ కాలువ ద్వారా చెరువులకు నీరు వదలాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : మైలవరం దక్షిణ కాలువ ద్వారా కమలాపురం చెరువుకు నీరు వదలాలని ఏపీ రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి తెలిపారు మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కమలాపురం చెరువును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కమలాపురం చెరువుకు మైలవరం డ్యామ్ దక్షిణ కాలవ నుండి నీటిని విడుదల చేసి చెరువును నింపాలన్న చెరువును పరిశీలించడం జరిగిందానారు ఖరీఫ్ లో వర్షాభావం నేపథ్యంలో పాపాగ్ని నది ప్రవహించక కట్టుకోమ్మ ద్వారా రావలసిన నీరు రాకపోవడంతో చెరువు పూర్తిగా ఎండిపోయినది కావున తాగునీరు సాగునీటి అవసరాల కోసం మైలవరం దక్షిణ కాలం నుండి నీరు విడుదల చేసి కమలాపురం చెరువు నింపాలని డిమాండ్ చేశారు శ్రీశైలం డాం పూర్తిగా రేపు సముద్రం పాలవుతున్న నీటిని గాలేరు నగిరి కాలువ ద్వారా గండికోట రిజర్వాయర్ లోకి నీరు వస్తున్నది అక్కడి నుంచి మైలవరం డ్యామ్ లోకి దాదాపు 5 టీఎంసీల నీటిని విడుదల చేశారు మైలవరం నుండి 2లో

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

### గురుకుల పాఠశాల విద్యార్థినులను కన్నబిడ్డలా చూసుకోవాలి
### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్న్యూస్ : ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలను కన్నబిడ్డల్లా చూసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం, దేవపట్ల గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంత్రివర్యులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థి నులకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థినులను మన కన్న బిడ్డల్లా చూసుకుని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత గురుకుల పాఠశాల యాజమాన్యం పై ఉందన్నారు. విద్యార్థినిల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకో వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ కచ్చితంగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలను గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీ లతో వివరాలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న భయపడకుండా తమకు తెలియజేయాలని వారికి సూచించారు.

# నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి




కడప, మేజర్న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రీవెన్స్ హాలులో మధ్యాహ్న భోజనం,ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకోవాల్సిన చర్యల పై విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు,పేరెంట్స్ కమిటీలతో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధ్యక్షతన ఒక రోజు వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి...మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులు సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళి కాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు టైం వ్యాల్యూ తెలిసే విధంగా ప్రతి ఒక్కరూ రిస్ట్ వాచ్ కట్టుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి సెల్ఫ్ రెస్పాన్స్ అలవర్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే పేరెంట్స్ కమిటీలు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏ విధంగా తయారు చేస్తున్నారు, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఎనిమిది,తొమ్మిది,పదవ తరగతిలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ పటం అవగాహన కోసం ప్రతి ఒక్కరూ అట్లాస్ పుస్తకాన్ని కలిగి ఉండాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పుట్టినరోజు నాడు ప్రతి ఒక్కరు స్కూలు ఆవరణలో పిల్లల పేరు మీద ఒక మొక్కను నాటేలా ప్రోత్సహించాలన్నారు. తొమ్మిది,పదవ తరగతిలలో చదువుతున్న విద్యార్థులకు మెంటల్ ఎబిలిటీ, జనరల్ నాలెడ్జ్ పై ఎగ్జామును కండక్ట్ చేసి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి దసరా హాలిడేస్ లో విశాఖపట్నం టూర్ వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలని హెడ్మాస్టర్లకు ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల, మేజర్న్యూస్: ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు భరోసా కల్పించడం జరుగుతుందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం, పరిష్కరించడం ప్రధమ బాధ్యతగా భావించడం జరుగుతుందని ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రారంభించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని సమస్యలతో "ప్రజాదర్బార్"కు తరలివచ్చే ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వాటిలో భాగంగా ప్రజల నుంచి వస్తున్న విన్నతులను స్వీకరించి ఆయా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి




రాజంపేట,మేజర్న్యూస్: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని తోట కన్వెన్షన్లో జరిగిన తాలూకా ఏపీయూడబ్ల్యుజే రాజంపేట తాలూకా మహా సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,నాలుగో స్తంభంగా ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర అత్యంత కీలకమని ఆయన 6లో

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ముందస్తు ఆటల పోటీలు



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన జరగనున్న గురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా, ప్రభావతి, ఉపాధ్యాయని ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్ లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు



కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: ప్రతీ పోలీస్ స్టేషన్లలోను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఆ మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎన్ని మాటలు చెప్పినా సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్లలో దారుణమైన అనుభవాలు ఎదురవుతున్నాయి. అధికారం ఉన్నవారికి.. డబ్బులు ఉన్నవారికి పోలీసులు కొమ్ముకాస్తూ.. సామాన్యులపై ఉక్కుపాదం మోపుతున్నారనే ఆరోపణలు మాత్రం పోవటంలేదు. కొన్ని పీఎస్ లు ఏకంగా సెటిల్ మెంట్ల కు అడ్డాగా మారుతున్నాయి. లాకప్ డెత్, బెదరింపులు, వసూళ్లు, అక్రమార్కులకు అండదండగా ఉంటున్నారనే ఆరోపణలతో ఆ వ్యవస్థ పై నమ్మకం లేని పరిస్థితి నెలకొంది. కొన్ని స్టేషన్‌లలో మాటల్లో చెప్పలేని ఘోరాలు కూడా జరగుతున్నాయి. ఇలా పీఎస్ లలో జరిగేది ప్రతీదీ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో, తద్వారా సామాన్యులకు న్యాయం జరగాలనే యోచనతో పీఎస్ ల విషయంలో సుప్రీం కోర్టు జూలు విదిలించింది. అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయా రాష్ట్రాల సీఎస్ లకు ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించి పనులు ఎంత వరకూ జరిగాయో తమకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కూడా ఆదేశించింది.

## రక్తహీనత బారిన పడకుండా పోషకాహారం తీసుకోవాలి

**- సిడిపిఓ వి.సునీత**
**- ఇడుపులపాయలో పౌష్టికాహార మాసోత్సావం**



వేంపల్లె, మేజర్ న్యూస్: మహిళలు, బాలింత, గర్భిణీ స్త్రీలు, పిల్లలు రక్తహీనత బారిన పడకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత పిలుపునిచ్చారు. మంగళవారం ఇడుపులపాయలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సావాలను ఆమె ప్రారంభించారు. అలాగే పౌష్టికాహారం పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలో సమతుల్యత ఆహారం పట్ల అవగాహన కల్పిస్తూ పౌష్టికాహార మాసోత్సావాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐరన్ సాంద్రత ఎక్కువగా ఉన్న కూరగాయలు, ఆకు కూరలు, జొన్నలు, గుడ్లు, మాంసాహార పదార్థాలు, బెల్లం, ఖర్జూరం వంటి వాటిని మనం తీసుకునే ఆహారంలో ఉండేలా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిండాలన్నారు. గర్భిణీ స్త్రీలు రక్తహీనత లేకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ఆకు కూరలతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కౌమర దశ నుండే ఆడపిల్లలకు రక్తహీనత రాకుండా ఉండేందుకు ఆయా పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ సిరప్ లను ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, మహిళా పోలీసు వర్ధిని, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ దీవించమ్మ



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలంలోని సంతకొవూరు గ్రామంలో వెలసిన అంకాలమ్మ దీవించమ్మ అంటూ భక్తులు ఘనంగా వేడుకున్నారు. ఈరోజు తెల్లవారు జామునుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నలభై రోజుల అఖండం వెలిగిచేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. దింతో గ్రామంలో సుఖసంతోషాలతో, పడిపంటలతో ఉండాలని వారు అమ్మవారికి వేడుకున్నారు. నలభై రోజుల పాటు అమ్మవారికి పూజలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## గండిక్షేత్రంలో ప్రభ్వుత నిషేదిత పదార్ధాలు విక్రయిస్తే కఠిన చర్యలు



చక్రాయపేట మేజర్‌న్యూస్ : చక్రాయ పేట మండలం గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో బీడీలు,సిగరెట్లు, గుట్కాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి బీడీలు,సిగరెట్లు గుట్కాలు విక్రయించడాన్ని నిషేధిస్తూ ఇప్పటికే దుకాణదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బీడీలు, సిగరెట్లు, గుట్కాలు విక్రయిస్తున్న దుకాణాలపై కాగా సోమవారం దాడులు నిర్వహించారు.

## త్రాగునీరు పైప్ లైన్ లీక్ మరమ్మతులు చేపట్టిన పంచాయతీ అధికారులు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మం డలం వెల్లటూరు గ్రామంలో మూడు చోట్ల త్రాగునీటి పైపులైన్ లీక్ కావడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి లక్ష్మిపతి మంగళవారం పైప్‌లైన్ లీక్ అయినచోట త్రాగునీరు వృధా కాకుండా సిబ్బందిని పిలిపించి వాటికి మరమ్మతులు చేపట్టి నీరు యథా విధంగా అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా త్రాగునీరు సమస్య ఉంటే వెంటనే పంచాయతీ కార్యాలయానికి తెలియజేయాలని ఆ సమస్యను అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కడపలో అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం మార్కింగ్ విజిట్



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప నగరంలో మంగళవారం కమిషనర్ వై ఓ నందన్ గారి ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం మార్నింగ్ విసిట్ లో రవీంద్ర నగర్ ప్రాంతాన్ని సందర్శించి, ఆ ప్రాంతంలో వివిధ అంశాలను సమీక్షించారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు, యూనిఫామ్, శుభ్రతపై దృష్టి, కార్మికుల హాజరు పట్టికలను పరిగణలోకి తీసుకుని, వారివద్దకు కేటాయించిన ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. యూనిఫామ్ ధరించడం తప్పనిసరి అని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు.

**చెత్త పాయింట్ల శుభ్రతపై కఠిన ఆదేశాలు:**

నగరంలోని చెత్త పాయింట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నడచివాటి దశల్లో కూడా, మా అనుమానాలు మరియు మన్నింపులను కొనసాగిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని మెరుగు పరిచేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం గారు సానిటరీ ఇన్స్పెక్టర్లు, సానిటరీ సెక్రటరీలు మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతులను ప్రతిస్టిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

### పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : ప్రజలందరూ రాబోవు గణపతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని అందరూ పర్యవరణహిత మట్టి గణపతులును ప్రతిస్టిద్దామని పర్యావరణాన్ని కాపాడుకోవాలని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ గణపతులు ప్రతిష్టిద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా సెప్టెంబర్ 7 న జరిగే గణపతి పండుగ ప్రజలు సంతోషంగా కుటుంబసమేతంగా గడపాలని కోరుకుంటున్నానని, దానిలో ప్రధానమైనది ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వంటివి కాకుండా మట్టి గణపతులు ప్రతిష్టించి పండుగను జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కుల, మత,ప్రాంతాలకు అతీతంగా పండుగను జరుపుకోవాలని అన్నారు.

# విజయవాడ విపత్తు బాధకరం

### కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రాన్ని ఆదుకోవాలి
### కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: విజయవాడ విపత్తు బాధాకరం, దురదృష్టకరమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ విపత్తును ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోందన్నారు. ఈ విపత్తుతో 19 మంది మృతి చెందారని, ఇద్దరు గల్లంతైనట్లు తెలిపారు. 4.26 లక్షల ఎకరాల్లో వరిపంట, 39,964 ఎకరాల ఉద్యానపంటలు దెబ్బతిన్నాయని, అనేక పశువులు, కోళ్లు మృత్యువాత పడ్డాయన్నారు. 1808 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని, 73 చెరువులకు గండ్లు పడ్డాయన్నారు. అలాగే 2.5 లక్షల మంది వరద ముంపు ప్రాంతాల్లోనే ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తోందన్నారు. సహాయ కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలే కీలకం

### నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా : పీలేరు నియోజకవర్గ పరిధిలో జరగనున్న గ్రామ సభల్లో ప్రజలు, రైతుల భూ సమస్యలు పరిష్కరించు కోవడానికి గ్రామసభలే కీలకమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి శ్రేణులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు, ఖబ్జాలు జరగడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుకొంటున్న సమస్యలు నా దృష్టికి వచ్చాయని, భూమి ఒకరిపేరుతో, ఒకరి పేరుతో ఉన్న వారు, ఇండ్ల స్థలాలకు సంబందించిన సమస్యలు పరిష్కరించుకోవటానికి గ్రామ సభల్లో అర్జీలు ఇచ్చి సమస్య పరిష్కరించుకోవాలని కోరారు. సమస్య పరిష్కారం కోసమో, ఇండ్ల స్థలాల కోసమో అధికారులకు గాని, నాయకులకు గాని ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వడానికి వీలు లేదని తేల్చిచెప్పారు. ప్రజలు ఓటు వేయక పోయినా వార్డు మెంబర్లు, సర్పం చులు అయ్యారని ఓటమి భయంతో నామినేషన్ పత్రాలను తిరస్కరించి అధికార బలంతో నాయకులు అయ్యారని, సార్వత్రిక ఎన్నికల్లో సరైన పద్ధతిలో ప్రజలు సమాధానం ఇచ్చారని అన్నారు. కొంత మంది ఆయనకు అర్జీల రూపంలో సమస్యలు విన్న వించు కున్నారు. ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారమార్గం చూపారు. పీలేరు మండలం త్వరలో మున్సిపాలిటీ కానుందని శాసనసభ్యులు కిషోర్‌కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రానున్న పంచాయతీనో, మున్సి పాలిటీనో ఎన్నికలు జరగనున్నాయని, అందరూ సమిష్టిగా కృషి చేసి ఎన్నికల్లో గెలుపొంది మన గౌరవాన్ని కాపాడు కోవాలని శ్రేణులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ బిజెపి, జనసేన, శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు,నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.మంగళవారం కురవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జనచేతన సంస్థ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ఏర్పాటు చేసి,ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించి,అమాయకులను వ్యాధి బారిన పడకుండా చూడాలన్నారు.అలాగే ఎయిడ్స్ వ్యాధి పట్ల చైతన్యం కలిగించాలన్నారు.ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు జనచేతన సంస్థ కృషిని ఆయన ప్రశంసించారు.ఎయిడ్స్ వ్యాధి పైన ఏమైనా సందేహాలు ఉంటే 1097 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించాలని సంస్థ సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఖాజాబీ,టిడిపి నాయకులు జంగాల వెంకటరమణ, రైస్ మిల్ శశికుమార్,జెసిబి వేణు,రాగినేని రఘుపతి నాయుడు,రెడ్డి బూ మరియు జనచేతన సంస్థ ప్రాజెక్టు మేనేజర్,ఓ.ఆర్.డబ్ల్యూఎస్ పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

### - పదిమంది విద్యార్థులకు ఉద్యోగాలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం బీటెక్ నాలుగో సంవత్సరం చదువు తున్న విద్యార్థులకు“టాప్ అకాడమీ” బెంగు ళూరు వారిచే క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవు లో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన “10” విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక య్యారు. వీరికి సంవత్సరానికి కనిష్టంగా 3 నుంచి 4లక్షల వరకు వేతనం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు వీరిని అభినం దించారు. తమ కళాశాలలో పలు కంపెనీలు తరచూ ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తు న్నాయన్నారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ మనోజ్ కుమార్, వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరదలపై మాజీ సీఎం వై.ఎస్.జగన్ రాజకీయలు చేయడం సిగ్గుచేటు

### - బుడమేరుకు గేట్లు ఉన్న సంగతి స్థానిక ప్రజలకే తెలియదు
### - టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : భారీ వర్షాల దాటికి ఏపీలో సంభవించిన వరదల్లో చిక్కుకున్న గ్రామాల్లో సిఎం చంద్రబాబు నాయుడు 75 ఏళ్ళ వయస్సులో కుడా రాత్రి,పగలు కష్టపడి సాధారణ పరిస్థితుల్లోకి తీసుకురావడానికి చేస్తున్న కృషిని యావత్ భారతదేశం అభినంది స్తుంటే జీర్ణించుకొలేని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా బురద రాజకీయలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సీఎం తీరుపై ముడిపడ్డారు. 123 సంవత్స రాల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విజయవాడలో ఒకే రోజు 27 సెంటీమీటర్ల వర్షం పడటం జరిగిందన్నారు.లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో సుమారు రెండు లక్షల 60 వేల మందికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఈ స్థితిలో సిఎం చంద్రబాబు నాయుడు స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితి చక్కదిద్దడానికి చర్యలు చేపట్టారని కొనియాడారు.అసలు బుడమేరుకు గేట్లు వున్నాయనే సంగతి స్దానిక ప్రజలకే తెలియదు కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రమే తెలుసునని ఎద్దేవా చేశారు.చంద్రబాబు నాయుడు ఇంటి కోసం బుడమేరు గేట్లు మూసి వేశారని చెప్పడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్‌లో సిఎం చంద్రబాబు నాయుడునుమించిన వారు లేరన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు హెలికాప్టర్లు తెప్పించి సహాయక చర్యలు చేపట్టడం,నిరాశ్రయులైన వారికి ఆహారం అందించడం, రెండు రోజులలోనే సాధారణ స్థితికి చేరుకునే విధంగా చేయడం సిఎం చంద్రబాబునాయుడుకే సాధ్యమైందన్నారు.మరో వైపు జగన్మోహన్ రెడ్డి బురద రాజకీయలు ఓ వైపు,రాజధాని అమరావతిపైన విషం చిమ్ముతూ అమరావతి మునిగిపోయింది,హైకోర్టు నీట మునిగిపోయిందని అసత్య ప్రచారం చేయడం దారుణమన్నారు.ఇప్పటికైన రాజకీ యలు మాని ప్రజలకు సాయం చేయడానికి జగన్మోహన్ రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు రావాలని హితవు పలికారు.

## పెండింగు వేతనాలను చెల్లించండి మహాప్రభో..!

### - జిల్లా ఆసుపత్రి ఎదుట కాంట్రాక్టు కార్మికులు ధర్నా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలంటూ మదనపల్లె సర్వజన బోధనసుపత్రిలో పనిచేస్తున్న జీడీఏలు ఆఫీస్ అసిస్టెంట్లు,ఓటీ అసిస్టెంట్లు ధర్నా చేశారు.గత 18 ఏళ్లుగా తాము ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నామని 13వేల వేతనంతో పని చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు.26 మంది పనిచేస్తుండగా కొంత మందికి 13 నెలలుగా జీతాలు లేవని, మరి కొంతమందికి ఎనిమిది నెలలుగా జీతాలు అందక పోవడంతో మా పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు.ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, స్థానిక ఎమ్మెల్యే, డిసిహెచ్ఎస్, సబ్ కలెక్టర్లకు పలుమార్లు విన్నవించినా తమకు జీతాలు ఇవ్వకపోగా పైపెచ్చు ఉన్నత స్థాయి అధికారులు తమను అవహేళనగా మాట్లాడడంతో పాటు పనిభారాన్ని పెంచుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిం చారు. తమ బాధను అర్థం చేసుకొని వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు.ఈ సందర్భం గా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తోపు కృష్ణప్ప కాంట్రాక్టు కార్మికులకు మద్దతు తెలియజేస్తూ అరకొర జీతంతో పని చేస్తున్నప్పటికీ కార్మికులను ఇంతలా వేధింపులకు గురిచేయడం సబబు కాదన్నారు. కొంతమందికి 13 నెలలు,మరికొంత మందికి 8 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబాలు పస్తులున్న పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జీతాలు లేక అల్లాడుతున్న జీడిఎ,ఆఫీస్ అసిస్టెంట్,ఓటీ అసిస్టెంట్లకు వెంటనే జీతాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు.లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి ధర్నా కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వ అధికారులను హెచ్చ రించారు. అనంతరం ఇన్చార్జ్ సూపరింటెండెంటుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్య క్రమంలో కాంట్రాక్టు కార్మికులు అమరావతి, పెద్దయ్య, ఉమా, లోకేష్, అహ్మద్, తులసి, ప్రభావతి, మృదుల, ప్రభావతి, హరి, పెద్దన్న పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె మండల మీట్‌ను అడ్డు కుంటాం!

తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ ఈనెల5న జరిగే తంబళ్లపల్లె మండల సర్వసభ్య సమావేశాన్ని జరగకుండా అడ్డుకుంటామని టిడిపి,జనసేన, బిజెపి కూటమి నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈవిషయమై. మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, నాయకులు మాట్లాడుతూ మండలంలో వైకాపా పాలనలో మండలం లో అభివృద్ధి జరిగింది శూన్యమని ప్రజలు ఓట్లు వేయకుండా దౌర్జన్యంతో గెలిచిన 11 మంది(తిరుపం)ఎంపీటీసీలు పెద్దిరెడ్డి కుటుంబానికి ఊడిగం చేయడం తప్ప ప్రజాసేవ ఎక్కడ చేయలేదని మండల గ్రాంట్ నిధులు సైతం అడ్డగోలుగా దోచుకున్నారు తప్ప చేసిందేమీ లేదన్నారు. అందుకే ఓట్లతో గెలవని ఉత్సవ విగ్రహాలుగా నిలిచిన ఎంపీటీసీలు వెంటనే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ప్రజలకు క్షమాపణ చెప్పి తిరిగి ఎన్నికల్లో గెలిచి మండల మీట్‌కు రావాలని వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.

## రెండు లారీలు ఢీ.. స్తంభించిన ట్రాఫిక్



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్‌బీ కడప - చెన్నై ప్రధాన హైవే భువనగిరి పల్లి ఆర్చి వద్ద రెండు లారీలు ఓవర్ టేక్ చేసే సమయంలో ఎదురుగా వస్తున్న మరో లారీను ఢీకొంది. రెండు లారీలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఆర్చి వద్ద ఇరు వైపులా హెూటల్స్ ఉండడం వలన హెూటల్‌కు వచ్చిన వినియోగదారులు రోడ్డుకు ఇరువైపులా బైకులు, పెద్దపెద్ద వాహనాలు ఆపడం వలన విపరీతంగా రాకపోవులకు అంతరాయం జరుగుతుంది. ఇంత జరుగుతున్న పోలీస్ వాళ్ళు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, కనీసం హెూటల్ యజమానులైనా తమ హెూటల్కు వచ్చే కస్టమర్ల వాహనాలు రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకోవా లని పలువురు కోరుచున్నారు.


## కాలుష్య నివారణకు బ్యాటరీ వాహనాలను వాడాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని చిత్తూరు రోడ్డు నందు నీల్‌పరి బజాజ్ షోరూంలో మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బజాజ్ చేతక్ బైక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు వాహనదారుల సంఖ్య ఎక్కువ కావడంతో కాలుష్యం పెరిగిపోతుందన్నారు. వర్షాలు రాకపోవడం, ప్రజలు వ్యాధులకు గురి కావడం వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. బ్యాటరీ వాహనాల ద్వారా తక్కువ ఖర్చుతో జీవనం సాగించవచ్చునని రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు బ్యాటరీ వాహనాలను వాడి కాలుష్య రహిత సమాజం కోసం తమ వంతు కృషి చేయాలన్నారు.

## నేడు జనసేన జెండా ఆవిష్కరణ



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ పిటియం మండలం మల్లెల గ్రామంలో నేడు జనసేన జెండా ఆవిష్కరణను నియోజకవర్గంలోని జనసేన నాయకులు, టీడీపీ నాయకులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పోతుల సాయినాథ్ ఆదేశాల మేరకు మండల నాయకుడు మురళీకృష్ణ కోరారు. ఆదివారం ఎద్దులపల్లిలో జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

### తూర్పుపల్లె ఎంపీ యుపి స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంత్రి చిన్న మండెం మండలం, తూర్పుపల్లె గ్రామం లోని ఎంపీ యుపి స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి తూర్పుపల్లె ఎంపీ యూపీ స్కూల్ నందు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు బుక్స్ యూనిఫాం, అందించారా లేదా అనే విషయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులకు సిబ్బందికి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవాలన్నారు.

# వరద బాధితులకు శేఖర్ స్వీట్స్ యజమాని బాసట


### - సొంత వాహనంలో 2 వేల బ్రెడ్ (బన్నులు) సరఫరా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఏపీ వరద బాధితులకు అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్ట ణంలోని శేఖర్ స్వీట్స్ యజమానులైన పెరుమాళ్ ముత్తుస్వామి, పెరుమాళ్ బాల సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ మమతలు బాసటగా నిలిచారు. తమ సొంత వాహనంలో మొత్తం 2000 బ్రెడ్ (బన్ను)లు సరఫరా చేశారు.ఈ వాహనం మంగళవారం విజయవాడ చేరుకుని ప్రభుత్వం ద్వారా బాధితులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పెరుమాల్ ముత్తుస్వామి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురిసిన అతిభారీ వర్షాలకు కోస్తాలోని పలు జిల్లాల్లో, అనేక గ్రామాలు జలమయమం కావడం బాధాకరమన్నారు. వాగులు,వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.వరద బాధితులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర సహాయక చర్యలు చేపట్టిందన్నారు. వరదల్లో చిక్కుకున్న వారి ఆకలి తీర్చడానికి తమవంతు సాయంగా బన్నులను చేరవేశామన్నారు. వరద బాధితులకు అందరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేఖర్ స్వీట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం అధ్యక్షులుగా రెడ్డయ్య



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, కార్యదర్శిగా భీట్టా రెడ్డియ్య బాబు, భీమిశెట్టి నారాయణ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏ పి రాష్ట్ర పద్మ శాలి సంఘం పెద్దలు సూచనలు అదేశలు మేరకు పుల్లంపేట మండలం పద్మశాలి సం ఘం అధ్యక్షులుగా బిట్టా రెడ్డియ్య బాబు, కార్యదర్శి గా భీమిశెట్టి నారాయణలను ఎకగ్రీవ్వముగా ఎన్నిక చేసినట్లు రైల్వే కోడూరు నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు దొంతు శివయ్య తెలియచేసార. ఈ సందర్భం గా శివయ్య మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులు మండల కేంద్రంలో అందుబాటలో వుంటారు అని, అన్ని కులాల వారితో మంచి స్నేహం బంధాలు ఉన్నాయని, పద్మశాలి సభ్యులు ఎక్కువమంది విరినే సంఘం నాయ కులుగా ఉండాలి అని సూచించారనీ, ఈ విషయాన్ని సంఘం రాష్ట్ర నాయకులు దృష్టికి తీసుకెళ్లి ఎన్నిక చెయ్యడం జరిగినది అని దొంతు శివయ్య తెలియచేసారు.వీరు పద్మశాలి సంఘం నాయకులుగా ఏకిగ్రముగా ఎన్నిక అయ్యానందుకు మేడా రమణ, శివ, ఈశ్వ రయ్య, చిన్నబాబు, చిన్నం శివయ్య, చంద్ర శేఖర్ నాయుడు, టీ కమ్మపల్లి సుధాకర్ నాయుడు, రంగారెడ్డి, ఈశ్వరా నాయుడు, జగదీష్ రెడ్డి వీరికి శుభ అభినందనలు తెలియచేసారు.

# ఆసిఫ్ ఉల్లా భౌతిక కాయానికి మంత్రి నివాళి



రామాపురం మేజర్ న్యూస్ : మండలంలోని నీలకంఠరావుపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఆసిఫ్ ఉల్లా అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక ఖాయాన్ని మంగళవారం మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆసిఫ్ భౌతిక ఖాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఆసిఫ్ఉల్లా చురుకుగా పనిచేసేవాడని ఆయన మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాన్ని ప్రభుత్వం పార్టీ తరపున తనవంతుగా పూర్తి సహకార సహాయం అందిస్తామన్నారు. మృతునికి టిడిపి సభ్యత్వం లేకుంటే ఆయన తన సొంత నిధులతో సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్. వైస్ సర్పంచ్ మహబూబ్ బాషా. మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి. అంజన్ రెడ్డి. చంద్రమౌళి.నియాజ్. హాయుబ్ ఖాన్. పెంచల్ రెడ్డి. కృష్ణయ్య భాషావలి నజీర్ పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా వెంకటరెడ్డి, కార్యదర్శిగా శివశంకర్




రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి తోట కన్వెన్షన్ లో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట తాలూకా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మలిశెట్టి సుబ్బ నరసింహులు, గౌరవ సలహాదారులుగా కళాంజలి అప్పారావు, జవాజి మల్లికార్జున,అధ్యక్షులుగా ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా తేజం రవిచంద్ర ప్రసాద్, చామంచి హరి, రాంబాబు రామాంజనేయులు, ప్రదీప్, లక్ష్మీనారాయణ, కార్యదర్శి శివ శంకర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగానాగేంద్ర ప్రసాద్, రవికుమార్, ఆదినారాయణ, రాజేంద్ర,శివ కుమార్ నాయుడు, కోశాధికారిగా పీ కార్తీక్,కార్యవర్గ సభ్యులుగా జే.ఆంజనేయులు, ఆర్ మునికృష్ణ, డి.రమణయ్య, ఏ శ్రీరాములు, పి.కాజా మొహద్దీన్, టి చంద్రశేఖర్, కె రమణ, లక్ష్మీనారాయణ డి వెంకటేష్, ఎస్ రెడ్డిశేఖర్, ఈ శివయ్య, ఎం మధుసూదన్,సుబ్బరామయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, ఈశ్వరయ్య, గణేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మందా శివయ్య, కళ్యాణ్, ఓబులేసు, సునీల్, శ్రీహరి, దుర్గయ్య, మధు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### - కురవంకలో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించండి

### - అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణ సరిహద్దుల్లో గల కురవంకలో చెత్తవేయడం వలన వర్షం పడిన సమ యంలో నీరు వెళ్లే మార్గం లేక అ నీరు ఇండ్లలోకి చేరుతున్నాయని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. ఈ సందర్భంగా పారిశుద్యం అధ్వా నంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పాలని పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశించారు. విధులు సక్రమంగా నిర్వహించని వారిపై సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీగింగ్,శానిటేషన్ అధికా రులు సమన్వయం చేసుకొని ఎక్కడెక్కడ ఆక్రమణలు ఉన్నాయో వాటిని పూర్తిగా తొలగించా లని ఆదేశించారు. సమస్య ఒక్కసారి వస్తానే పరిష్కారం కావాలని,తిరిగి మళ్ళీ మళ్ళీ రాకూడదన్నారు.అ ప్రాంతం లో ఒక రోడ్డు అవసరం ఉందని, దానిని వెంటనే వేయాలని ఆదేశాలు ఇచ్చారు. సమస్యలపై సకాలంలో అధికారులు స్పందించాలని, స్థానికంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. కార్యక్రమంలో తహాసిల్దార్ ఖాజాబీ, మునిసిపల్, సచివాలయం సిబ్బంది, నాయకులు రంగస్వామి నాయుడు, పురుషోత్తం, శ్రీనివాసులునాయుడు, నాగార్జునబాబు, రైస్‌మిల్ శశికుమార్, కంచర్ల మల్లికార్జున నాయుడు, జెసిబివేణు, దుర్గాప్రసాద్, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, రెడ్డి రాయల్స్, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణ బాధితులకు న్యాయం చెయ్యాలి

### తాటి సుబ్బరాయుడు



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన వేపగుంట సామ్రాజ్ కుంచపు లక్ష్మీనరసమ్మ స్థలాలను ఆక్రమించి, రెవెన్యూ అధికారులకు సహకరించకుండా, సర్వే చేయడానికి వచ్చిన మండల రెవెన్యూ అధికారులను తిట్టి సర్వే చేయడానికి కూడా వీలు లేకుండా అడ్డుకున్న జంబు శశికళ మరియు అతని భర్త జంబు రవీంద్ర బాబు గురించి మండల తహసిల్దార్ అమర్నాథ్ గారికి అధికార పార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు తాటి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించరు. తాటి సుబ్బరాయుడు మాట్లాడుతూ స్థానిక అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి సోదరుడు కబ్జా చేసినా సరే, సామాన్య ప్రజల వైపు నిలబడి, ఆ యొక్క భూ ఆక్రమణ విషయాన్ని తహసిల్దార్‌కి తెలియజేసి వీలైనంత త్వరగా వారి భూమిని వాళ్లకు ఇప్పించవలసిందిగా తాటి సుబ్బరాయుడు అన్నారు.

# ఈఈఈ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్**

అన్నమాచార్య యూనివర్సిటీలో ఈఈఈ విభాగంలో అధ్యాపకునిగా పని చేస్తున్న పాలెపు సురేష్ బాబుకి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి వారిచే పీ.హెచ్.డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్టిమల్ ప్లేస్మెంట్ ఆఫ్ పిఎంయూస్ ఇన్ ట్రాన్సిమిషన్ సిస్టమ్ ఫర్ ఓల్టేజ్ స్టెబిలిటీ మాని టరింగ్ అండ్ ఎన్ హాన్సమెంట్ యూసింగ్ ఫ్యాక్ట్స్ డివైజస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం జరిగిందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. సురేష్‌బాబు చేసిన పరిశోధన వల్ల పవర్ సిస్టమ్‌ను ప్రొటెక్ట్ చేయడంతోపాటు సెక్యూరిటీ మెరుగు పరచవచ్చునని తెలియజేశారు. ట్రాన్సిమిషన్ వ్యవస్థలో ఓల్టేజ్ స్థిరత్వాన్ని పర్యవేక్షించడం వలన విద్యుత్ నాణ్యతను మెరుగు పరిచి మరియు లోపాలను వేగంగా గుర్తించ వచ్చున్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, కళాశాల చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ ప్రోఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, అధ్యాపక బృందం పాలెపు సురేష్ బాబును అభినందించారు.

# శవాలపై రాజకీయం జగన్ నైజం




రాజంపేట మేజర్ న్యూస్: శవాల మీద రాజకీయం చేయడం వైఎస్ జగన్ నైజమని రాజంపేట బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. రాజంపేట పార్లమెంట్ బిజెపి కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌కు ఆర్థిక అంగబలం ఉన్నప్పటికీ ఆకలితో అలమటిస్తున్న విజయవాడ వరద బాధితులకు ఎందుకు అన్నం పెట్టలేదని ప్రశ్నించారు. చేతకాని తనమా లేక మనసు రాలేదా అన్నారు. జగన్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**పాస్ పోర్ట్ పోయినది**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు గ్రామం ఏకిలపల్లికి చెందిన గుడి అనురాధ తండ్రి గుడి సిద్దయ్యకు చెందిన X4850499 నెంబర్ గల పాస్ పోర్ట్ రాయచోటి నుండి పాలన్నగారిపల్లికు బస్సులో వస్తూ ఉండగా 22 ఆగస్టు 2024 న పోయినది. కావున ఎవరికైనా దొరికినచో క్రింది నెంబర్‌కి సమాచారం ఇవ్వగలరు.ఫోన్:9676614875

# ప్రజల సేవకుడు జాన్ వెస్లీ

అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..



కమలాపురం, మేజర్‌న్యూస్ : ఒకరికి అన్నం పెడితే సహాయం అంటారు వేల మందికి సహాయపడితే దేవుడు అంటారు అని అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ఎన్ విజయబాబు అన్నారు, బైబిల్ వండర్స్ అధినేత డాక్టర్ జాన్ వెస్లీ పుట్టినరోజు సందర్భంగా కడప జిల్లా కమలాపురం మండలంలో యాచకులకు, అనాధలకు, వృద్ధులకు మంగళవారం అభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు మాట్లాడుతూ మనిషికి సహాయ పడడం అనేది దేవుడు మనకు ఇచ్చిన వరంల భావిస్తానన్నారు, రాజమండ్రిలో జాన్ వెస్లీ ఫౌండేషన్ స్థాపించి పరిసరాల ప్రాంతాలలోనే కాకుండా రాష్ట్ర నలుమూలన ప్రజలకు సేవలు అందించడంలో జాన్ వెస్లీ ముందుంటారని అన్నారు, రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాలలో కూడా జాన్ వెస్లీ ఫౌండేషన్ ద్వారా అనారోగ్య పాలైన వారికి ఉచిత వైద్యము, పేద కుటుంబాలకు సరుకులు, విద్యార్థిని విద్యార్థులకు చదువుకోవడానికి కావలసినవి, అన్నదానం చేయడం, అనాధలకు అండగా నిలవడం, యాచకులను ఆదరించడం, రైల్వే స్టేషన్స్ రోడ్ల పైన ఉన్నవారికి ఫౌండేషన్ ద్వారా బట్టలు దుప్పట్లు సహాయం చేయడం ఇలాంటివి మంచి సేవలు అందిస్తారని అన్నారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా కన్వీనర్ గా నేను అన్నదానం చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉందని అన్నారు, ఆయన ఆయురారోగ్యాలు కలిగి నిండు నూరేళ్లు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో సునీల్, లక్ష్మణ్, పండు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

- డాక్టర్ కవిత ప్రసన్న



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమంలో భాగంగా ఆశ కార్యకర్తలకు మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ కవితా ప్రసన్న హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పట్ల అవగాహనను కలిగి ఉండాలని పేర్కొన్నారు సైక్రియాట్రిక్ కౌన్సిలర్ సుమన్ బాబు మాట్లాడుతూ మానసికంగా ఇబ్బంది పడేవారిని గుర్తించి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ వారిని మానసిక వైద్యులు దగ్గర చికిత్స చేయించాలన్నారు వ్యక్తులు ఆత్మహత్య చేసుకోవడానికి వివిధ రకాల కారణాలు ఉంటాయని ముఖ్యంగా అన్ని సమస్యలకి పరిష్కారం చావు అనే భావన, సరిదిద్దుకోలేని తప్పు చేశాననే భావన భరించలేని శారీరక మరియు మానసిక బాధలు , ఆపుకోలేని ఆవేశం, ఓటమిని భరించలేక మద్యపానానికి బానిస అవడం , భార్య భర్తల మధ్య తరచూ గొడవలు ఇలా ఎన్నో కారణాలు చూపుతారనీ ఒక వ్యక్తి తనలో తాను మాట్లాడుతూ, ఏకాగ్రతలో ఆకస్మిక మార్పులు, స్పష్టంగా ఆలోచించడంలోను రోజూ వారి కార్యకలాపాలు చేయడం లో ఇబ్బంది పడుతూ పునరాలోచనలు అహేతుక మైన ఆలోచనలు, కోపం,భయం,బాధ,విచారం మొదలగు భావనలు నిరంతరంగా ఉండటం ఎవరితోనూ కలవక పోవడం, మొబైల్ చూడటం వలన పిల్లలలో శారీరక, మానసిక రుగ్మతలు వస్తాయని ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించాలన్నారు. మానసిక ఆరోగ్యం కార్యక్రమం పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం 14416 లేదా 1800–89–14416 అనే నెంబర్ కి కాల్ చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా సమగ్ర డిజిటల్ మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ , సంరక్షణ సేవలు లభిస్తాయని ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఓ పి నెంబర్ 06 న మానసిక వైద్య సేవలు మరియు కౌన్సిలింగ్ కూడా అందుబాటు లో ఉన్నాయనీ ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునేటట్లు గ్రామాలలో ఆశా కార్యకర్తలు చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా మాధురి, లక్ష్మీదేవి, ఆశాకార్యకర్తలు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా పై పెండ్లిమరి పోలీసులు కొరడా



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలంలోనీ నంది మండలం పాపాగ్ని నది నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా కొంతమంది ఇసుక అక్రమ రవాణా దారులు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించడంతో సమాచారం తెలుసుకున్న ఎస్సై మధుసూదన్ రెడ్డి వరస దాడులు నిర్వహించి డ్రాక్టర్లను సీట్ చేయడంతో ఇసుక అక్రమార్కుల గుండెల్లో భయం పుట్టుకుంది ఎక్కడ పోలీసులు డ్రాక్టర్లను సీజ్ చేస్తారో అని భయంతో ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టారు ఎస్సై మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాత్రి పూట తెల్లవారుజాముని పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టడంతో ఇసుక అక్రమ రవాణా పూర్తిగా ఆగిపోయిందని చెప్పవచ్చు పోలీసులు పనితీరుపై మండల ప్రజలు హర్షిస్తున్నారు.

## మైలవరం దక్షిణ కాలువ ద్వారా చెరువులకు నీరు వదలాలి

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణ కాలువ ద్వారా కమలాపురం చెరువుకు నీరు వచ్చేందుకు అవకాశం ఉంది కాబట్టి విడుదల చేయాలని కోరారు ఈ చెరువు కింద దాదాపు 3,000 ఎకరాలు ఆయకట్టు ఉందని కమలాపురం అక్కంపేట పాచికలపాడు గోపాలపురం పుట్టంపల్లి తదితర గ్రామాలకు సాగునీటితో పాటు తాగునీరు కూడా అంది స్తుందని నాయకులు కోరారు కావున ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకొని తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే వర్షాలు రాక ముందురా సాగుచేసిన మినుము పెసర వేరుశనగ తదితర పంటలు ఎండిపోయాయని తక్షణమే నీటిని విడుదల చేసి రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి నాగేశ్వరరావు, స్థానిక రైతు నాయకులు శివారెడ్డి సుబ్బరాయుడులు పాల్గొన్నారు

## వినాయక విగ్రహాలు నిలపడానికి అనుమతులు తప్పనిసరి తీసుకోవాలి:ఎస్సై చిరంజీవి



కలసపాడు, మేజర్‌న్యూస్ : వినాయక విగ్రహాలు నిలపడానికి కమిటీ తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని కలసపాడు ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో విలేకర్లతో ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ విగ్రహాలు నిలపడానికి వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలిగించు విధంగా ఉండే స్థలాలను ఎంచుకోరాదు అన్నారు. వినాయక విగ్రహాలకు నిర్వాహకులే తగిన భద్రత 24 గంటలు కల్పించుకోవాలన్నారు. తప్పనిసరిగా నలుగురికి తక్కువ కాకుండా విగ్రహ రక్షణ కొరకు ఉండి. బలవంతపు వసూళ్లకు పాల్పడకూడదని ఒకవేళ పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వినాయక విగ్రహాల వద్ద గాని, నిమజ్జనం రోజున ఎలాంటి డీజేలు, డాన్స్ ప్రోగ్రాములు నిర్వహించకూడదన్నారు. నిమజ్జనం రోజు ఎలాంటి రంగులు ఇతరులపై చల్లడం టపాసులు కాల్చడం వంటి చేరాదన్నారు. మైక్ ఉపయోగించేవారు మైక్ పెర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని పర్మిషన్ లో ఉన్న నిబంధనలు తప్పక పాటించాలన్నారు. విగ్రహాల వద్ద పూజ ఇతర కార్యక్రమాలను రాత్రి 10 గంటల లోపు పూర్తి చేసుకోవాలన్నారు. బంగారు మరియు విలువైన ఆభరణాలను ధరించి వచ్చిన మహిళలు తగు జాగ్రత్తలు తీసుకొని ఇంటికి తాళం వేసుకోవాలన్నారు. పై విషయాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటు పై శాంతి కమిటీ



వల్లూరు. మేజర్‌న్యూస్: వినాయక విగ్రహాల ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు జరగకుండా కమిటీ సభ్యులే బాధ్యత తీసుకోవాలని సీఐ రోషన్ తెలిపారు, సాయంత్రం వల్లూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవ రాయుడు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ రోషన్, వల్లూరు మండల పరిధిలో ఆయా గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు, సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులు ముందుగా పోలీసు వారి అనుమతులు తీసుకోవాలన్నారు, వినాయకుని విగ్రహాల వద్ద వెలిగించే దీపాల ద్వారా ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అలాగే విద్యుత్ తీగలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, రాత్రుల సమయంలో వినాయకుని మండపం వద్ద ముగ్గురు లేదా నలుగురు సభ్యులు ఎలాంటి సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ ఉండాలన్నారు, వివాదాస్పద స్థలంలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేయకూడదన్నారు, ఊరేగింపు సమయంలో డీజే వంటి సంగీత వాయిద్యాలులకు అనుమతులు లేవన్నారు, విగ్రహాల ఊరేగింపు సమయంలో మద్యం సేవించడం అతివేగంగా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు, వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే కమిటీకి సంబంధించి విగ్రహాలు ఏర్పాటు నుంచి నిమజ్జనం జరిగేంత వరకు పూర్తిగా వారే బాధ్యత వహించాలన్నారు, పలు సూచనలు తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్ రావు, పోలీస్ సిబ్బంది మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలి



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: మత సామరస్యానికి ప్రతీక అయిన కడప జిల్లాలో వినాయక చవితి పండుగను ఎటువంటి ఘటనలకు తావులేకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వినాయక చవితి పండుగ నేపథ్యంలో పీస్ కమిటీ, ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ప్రాంతాల, వీధుల వారీగా ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ముందస్తుగా.. సంబంధిత అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా విగ్రహాలు పెట్టకూడదని తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను ఉత్సవ కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని.. శాంతి కమిటీ సభ్యులను పోలీస్ అధికారులు కోరారు. వినాయక విగ్రహాలను వాహనాలలో తీసుకువచ్చే క్రమంలో బాణాసంచా కాల్చరాదని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినాయక ఉత్సవ పందిళ్ళ వద్ద కానిస్టేబుల్, హోంగార్డు మొదలైన భద్రత సిబ్బంది పర్యవేక్షణ తప్పకుండా ఉంటుందన్నారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు విగ్రహ ప్రతిష్టాపన సమయంలో గణేష్ ఉత్సవాలలో పోలీసు అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయపడ్డారు.పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సంఘం ఏపీయూడబ్ల్యూజే అని కొనియాడారు. సమాజంలో మార్పులు తీసుకొచ్చేందుకు పత్రికలు కీలక భూమిక పోషించాలని చమర్తి జగన్ మోహన్‌రాజు సూచించారు.అంతకుముందు సమావేశానికి హాజరైన చమర్తి జగన్‌మోహన్ రాజును ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌనిపల్లి శ్రీనివాసులు, జిల్లా నాయకులు, నియోజకవర్గంలోని ఆరు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన కల్పించండి

## ఆశ కార్యకర్తల సమావేశం



ముద్దనూరు, మేజర్‌న్యూస్ : గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకునేటట్లు వారికి ఆరోగ్యంపై అవగాహనను కల్పించాలని ముద్దనూరు ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశం జరిగింది. ముద్దనూరు ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన లేని గర్భిణీ స్త్రీలకు, అలాగే బాలింతలకు పోషకాహారాన్ని తీసుకునేటట్లు వారికి ఆరోగ్యం పై అవగాహనను కల్పించాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు సకాలంలో షుగర్ పరీక్షలు చేయించాలన్నారు. ఈ పరీక్షలు 28 వారాల లోపు, ఏడవ నెలలో చేయించి నమోదు చేసుకోవాలని కోరారు. ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు కలిసికట్టుగా పనిచేసే తమకు అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. , ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు, ఆశ నోడల్ అధికారి శోభ కుమారి, ఏఎన్ఎంలు, సిహెచ్ ఓలు, హెల్త్ అసిస్టెంట్ ఓబులేసు, ఆశా కార్యకర్తలు, తదితరులు, పాల్గొనడం జరిగిందన్నారు.

# ప్రకృతి వ్యవసాయ విక్రయ కేంద్రంలో కసాయలు ద్రావణాలు తయారీ



వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలో న్వి పురం గ్రామంలో మండల స్థాయి సిబ్బంది తో ఆడిసినల్ డీపీఎం వసంత కుమారి మీటింగ్ పెట్టడం జరిగింది ఈ మీటింగ్‌లో ఐసిఆర్‌పిలు, కెఎఫ్‌డబ్ల్యు సంభోధి టీమ్ వెరిఫికేషన్ ఉన్నందున రైతులు డేటా మరియు రెజిస్టర్ లు వెరిఫికేషన్ చెయ్యడం జరిగింది మరియు రాజీవ్ రెడ్డి న్పిమ్ షాపు ఓపెనింగ్ చేసి వాటిలో మహిళలు కి కసాయలు ద్రావణాలు తయారు చేసి మరియు వారికి వాటి వాళ్ళు ఉపయోగాలును వివరించడం జరిగింది మరియు మహిళలు ఇంటివద్ద పెరటి తోటలు వేసుకొని మంచి ఆరోగ్య కారమైన ఆహారం అందరకీ అందివాలి తెలియజేయండి జరిగింది.తర్వాత 400 లీటర్ల జీవామృతం తయారు చేపించడం జరిగింది. తర్వాత సంగిరెడ్డి అనే రైతు ఇంటి వద్ద 5 సెంట్లు లో మహిళలు రైతులకు అవగాహన కల్పిస్తూ పెరటి తోట లో విత్తనాలు నారు నాటించడం మరియు వాటివల్ల ఉపయోగాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆడిసినల్ డీపీఎం వసంత కుమారి,మ్ టీ రవీంద్ర గౌడ్, యూనిట్ ఇంఛార్జీలు, రామ్మోహన్ నాయుడు, వెంకటేష్, అంజన్ రెడ్డి ఐసిఆర్పీలు మహిళ రైతులు హాజరు కావడం జరిగింది.

# వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని

## ఎస్సై మధుసూదన్ రెడ్డి



పెండ్లిమర్రి. మేజర్‌న్యూస్: జరగబోయే వినాయక చవితి పండుగను ఎటువంటి అల్లర్లు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయకుని మండపాల దగ్గర డీజే బాక్సులు, డాన్స్ ప్రోగ్రాం లు, పరిమితికి మించి శబ్ద కాలుష్యం చేసే కార్యక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలు ఎటువంటివి ఉపేక్షించము. కేవలం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు మాత్రమే మైక్ పర్మిషన్ ఉంటుంది. అలా కాకుండా మద్యం సేవించి వినయక మండపాలు దగ్గర గొడవలు చేయడం అనవసరమైన కార్యక్రమలు చేపట్టడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. మండలంలో వినాయక చవితి సందర్భంగా ఎటువంటి డీజే పాటలకు, డాన్స్ కార్యక్రమాలకు పర్మిషన్లు ఇవ్వబడవు. కాబట్టి వినాయక మండపాల వద్ద ప్రభుత్వం వారు సూచించిన షరతుల మేరకు వినాయక మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నడుచుకోవాలనీ సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ముద్దనూరు,మేజర్‌న్యూస్:ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ముద్దనూరు ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపిన సమాచారం మేరకు, ముద్దనూరు మండలం, చింతకుంట గ్రామానికి చెందిన తుంగ శ్రీనివాసరెడ్డి, తన తమ్ముడు రామానుజుల రెడ్డి ఇద్దరూ కలిసి సొంత పని నిమిత్తం ముద్దనూరుకు స్కూటీలో వస్తుండగా వారు యామవరం గ్రామాన్ని దాటి కొద్ది దూరం వచ్చేసరికి, యామవరం గ్రామం నుండి కిరణ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి స్కూటర్ లో వచ్చి శ్రీనివాస్ రెడ్డి స్కూటీని తగిలించడంతో, శ్రీనివాస్ రెడ్డి తలకు బలమైన గాయమై చికిత్స కోసం ముద్దనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా చనిపోయినట్లు ముద్దనూరు ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు మృతుని తమ్ముడు రామానుజుల రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ ఆంజనేయులు వివరించారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : జనసేన నాయకులు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను సహకరించిన ప్రతి ఒక్కరికి పోరుమామిళ్ల మండల జనసేన ఇంచార్జ్ శీలంశెట్టి లక్ష్మయ్య, వీరమహిళ శీలంశెట్టి విజయలక్ష్మి, నగిరి రమణయ్య, రామాయణపు రామ్మోహన్‌లో ధన్యవాదాలు తెలిపారు. వీరు మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, అలాగే రాజకీయాల్లో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే సోమవారం జరిగిన పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్, రక్తదానం, మొక్కలు నాటే కార్యక్రమం అలాగే అన్నదాన కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేసిన కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లు వెంకటసుబ్బయ్య, బీరం నాగేంద్ర, రాళ్లపల్లి ప్రసాద్, పాత కడప సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి

## ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం పులివెందుల పట్టణ పరిధిలోని ఆయా ప్రాంతాలలో వినాయక విగ్రహాలు ఏర్పాట్లపై ఆయా ప్రాంతాల వారితో రెవెన్యూ అధికారి నజీర్, అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు, విద్యుత్ శాఖ అధికారి జగదీష్, ఫైర్ స్టేషన్ అధికారి రామకృష్ణ, తదితర సంబంధిత అధికారులతో పండుగ రోజు తీసుకోవలసినటువంటి అనుమతులు జాగ్రత్తలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, వాటికి సంబంధించి అప్లికేషన్ పోలీస్ స్టేషన్ నందు తమ ఆధార కార్డు, ఫోన్ నెంబరు, వీధి పేరు, నిమజ్జనం ఎన్ని రోజులు చేస్తారు అన్న విషయాలపై పూర్తి సమాచారాన్ని అందించాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు నిర్వహించరాదని, చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే, చట్టం తన పని తాను చేసుకుని వెళుతుందని, అతి ముఖ్యంగా నిమజ్జన సమయాలలో మద్యం సేవించరాదని, ఇతరులకు ఇబ్బందులు కలగజేయకుండా పండుగ భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, పులివెందుల పట్టణ పరిధిలో ఎక్కడ ఏ ఇబ్బంది జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేస్తే తక్షణమే వచ్చి సంబంధిత అధికారులు సహాయ చర్యలు అందిస్తారని, పై విషయాలు ప్రతి ఒక్కరు పాటించి పండుగ సజావుగా జరుపుకోవాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా వినాయక మండపాల వ్యక్తులు రెవెన్యూ సిబ్బంది ఫైర్ సిబ్బంది విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోమనూతల గ్రామంలో వ్యక్తి ఉరి వేసుకుని మృతి



లింగాల. మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని కోమనూతల గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన చెంచుగాల్ల బాల చింతన్న (65) మంగళవారం జ్‌పిహెస్ హైస్కూల్ వెనక నీళ్ల ట్యాంకి పక్కన వేప చెట్టుకు 11:30 టైం లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపా. చెంచుగాల్ల బాల చింతన్న వారి భార్యను గంగులమ్మ,కొడుకులోకేష్,లను తాగేకి మందుకు డబ్బులు ఇవ్వకుంటే నేను ఉరి వేసుకొని చనిపోతానని బెదిరిస్తూ ఉండేవాడని అన్నారు. అలాగే ఒకసారి మందుకు డబ్బులు ఇవ్వలేదని ఒకసారి ఉరి వేసుకొని ఉండగా గ్రామస్తులు చూసి విడిపించారని గ్రామస్తులు తెలిపారు. వారి భార్య కొడుకు కూలి పనికి వెళ్లి జీవనం కొనసాగించేవారని అన్నారు. విషయం తెలుసుకున్న లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పులివెందుల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

# ప్రజా దర్బార్ ద్వారా సత్వర పరిష్కారం

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, మేజర్ న్యూస్: ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా అర్జీదారులకు సత్వర న్యాయం చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోక నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి అర్జీదారులు జిల్లా నలుమూలల నుంచి ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజాదర్బార్ కు రావడం జరుగుతుందన్నారు. పలువురు అర్జీదారులు గత 10 సంవత్సరాల నుంచి భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని మంత్రివర్యులకు విన్నవించడంతో మంత్రివర్యులు వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి భూ సమస్యలు పరిష్కరించాలని వారికి సూచించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తీగలు కిందికి ఉండడం, రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు సమస్యలు వంటి వివిధ రకాల సమస్యలన్నీ అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు తెలియజేసి వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# రేడియో జాకీపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 వారు రేడియో జాకీపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళ వారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా న్ని తిరుపతి రెడ్ ఎఫ్.ఎం వారి సహకారంతో కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా తిరుపతి అండ్ నెల్లూరు రెడ్ ఎఫ్.ఎం.రీజినల్ హెడ్ శ్రీధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేడియో జాకీయింగ్ ఇటీవల కాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన కెరీర్ ఎంపికలలో ఒకటిగా నిలిచిందని, ప్రముఖ రేడియో జాకీలు సమాజంలో సెలబ్రిటీ హోదాను అనుభవిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఒక్క రేడియో జాకీల వల్లే ఒక ప్రాంతం యొక్క ప్రజాదరణను అంచనా వేయవచ్చునని, ప్రస్తుత కాలంలో రేడియో జాకీ కెరీర్ యువతకు ఉత్తేజకరమైన కెరీర్ ఎంపికగా మారిందన్నారు. థీమ్ ప్రకారం ప్రోగ్రామ్ సమయాలు,స్క్రిప్ట్ మరియు ఇతర సంబంధిత విషయాలను ఆర్.జెలు ఎంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో మంది ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని,ఏది సాధించాలన్న యువత చేతిలోనే ఉందన్నారు.రేడియో అనేది వాయిస్, పదాలకు సంబంధించిందని కాబట్టి,రేడియో జాకీ తప్పనిసరిగా మనోహరమైన ఉల్లాసమైన ఆకర్షణీయమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలని,తమ విద్యార్థులలో అది చాలా స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఇంటెర్నేషన్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ యు.విజయ లక్ష్మి,ప్రోగ్రాం మేనేజర్ నరసింహాచారి,డాక్టర్ సతీష్,కో-ఆర్డినేటర్ డాక్టర్ అరవిందరాజ్,డాక్టర్ బి.రాజేష్ కుమార్,పవన్ మరియు తిరుపతి అండ్ నెల్లూరు రెడ్ ఎఫ్.ఎం.సిబ్బంది,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వీరభద్ర స్వామి జయంతి ఉత్సవాలు

## ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి భార్య హరితమ్మ





రాయచోటి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం శ్రీ వీరభద్ర స్వామి వారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి సతీమణి మండిపల్లి హరితమ్మ మరియు శ్రీలత రెడ్డి పాల్గొన్నారు. వీరికి దేవస్థానం ఈవో డివి రమణారెడ్డి, ఆలయ అర్చకులు సిబ్బంది పూర్ణ కుంభం స్వాగతంపలికారు. వీరితో పాట్లీ కర్ణాటక భక్తాదులు మరియు రాయచోటి మహిళలు పుర ప్రముఖులు వారితో కలిసి దేవస్థాన ప్రదర్శన అనంతరం ఆలయము నందు గంగాజలంతో స్వామివారి రుద్రాభిషేకం లో పాల్గొని తదుపరి శ్రీ భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన పూజలో పాల్గొన్నారు. కర్ణాటక భక్తులతో కలిసి ఆలయ చరిత్ర కన్నడ ముద్రించిన విశ్వ జ్యోతి వీరభద్ర అను పుస్తకమును మండిపల్లి హరితమ్మ, అన్నమయ్య జిల్లా దేవదాయ శాఖ అధికారి విశ్వనాథ్ ఆలయ ఈవో డివి రమణారెడ్డి, దేవస్థాన అర్చక స్వాములు వీరి ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ చేయడమైనది. తదుపరి స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్న పిదప దేవస్థానం నందు నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కన్నడ భక్తులకు రాయచోటి భక్తులకు వీరి చేతుల మీద అన్నదాన వితరణ చేశారు.

# విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం మేజర్న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినిలపై లైంగిక వేధింపు లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు మండలంలోని నీలకంఠరావు పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగును మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకూ ఎటువంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలనీ పేర్కొన్నారు. నీలకంఠరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. లక్కిరెడ్డిపల్లి బాలయోగి గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిపై సోమవారం లైంగిక వేధింపులకు ప్రిన్సి పాల్ సస్పెండ్ చేశామని ఆమె భర్తపై కేసు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి అన్న మయ్య జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలో తప్ప కుండా ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే సంబంధిత వ్యక్తులను ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించడం జరుగు తుం దన్నారు. అదే పాఠశాలలో మధ్యాహ్న



భోజనాన్ని పరిశీలించి అన్నం సరిగా ఉడక లేదని, నాణ్యతగా లేదని సంబంధిత అధికారు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు మెనూ ప్రకా రం నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు. కార్య క్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్ రెడ్డి, టిడిపి నాయకులు బాలిశెట్టి చంద్రమౌళి ఎస్ కృష్ణయ్య చిట్టి రెడ్డయ్య. ధనుంజయ. సుధాకర్. అంజనరెడ్డి. బాలకృష్ణ. వాసు. వెంకట్రామిరెడ్డి. హాజం. ఎస్ మహబూబ్ బాషా. నజీర్ అహ్మద్‌భాష వల్లి పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రజలు మొగ్గుచూపాలి**
**- డిఎస్పీ కొండయ్య నాయుడు వెల్లడి**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మదనపల్లె డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు తెలిపారు.మంగళవారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు పీస్ కమిటీ కమిటీ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లా డుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక మట్టి ప్రతిమలని పూజించి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని, మండపాల నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియ మ, నిబంధనలు తప్పనిసరిగా పాటిం చాలని తెలిపారు. సమావేశంలో సీఐలు చాంద్‌బాషా, రామచంద్ర, రమేష్, కళా వెంకటరమణ, విజయభారతి సంస్థల అధినేత సేతు,పీస్ కమిటీ సభ్యులు బాలాజీ,ఆనంద్ ప్రముఖ దేవా లయాల ప్రధాన అర్చ కులు, ధర్మకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## జిమ్‌ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం, కొత్తపేట నందు నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సంద ర్భం గా మంత్రి మాట్లాడుతూ శరీర దారుఢ్యానికి జిమ్ ఉపయోగపడు తుం దని ఆరోగ్యంగా ఉంటారన్నారు.

## తంబళ్లపల్లె మండల మీట్‌ను అడ్డు కుంటాం!

తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ ఈనెల5న జరిగే తంబళ్లపల్లె మండల సర్వసభ్య సమావేశాన్ని జరగకుండా అడ్డుకుంటా మని టిడిపి,జనసేన, బిజెపి కూటమి నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ విష యమై. మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, నాయకులు మాట్లాడుతూ మండలంలో వైకాపా పాలనలో మండ లంలో అభివృద్ధి జరిగింది శూన్యమని ప్రజలు ఓట్లు వేయకుండా దౌర్జన్యంతో గెలిచిన 11 మంది(తిరుపం)ఎంపీటీసీలు పెద్దిరెడ్డి కుటుంబానికి ఊడిగం చేయడం తప్ప ప్రజాసేవ ఎక్కడ చేయలేదని మండల గ్రాంట్ నిధులు సైతం అడ్డ గోలుగా దోచుకున్నారు తప్ప చేసిందేమీ లేదన్నారు. ఎంపీటీసీలు వెంటనే రాజీ నామా చేసి ప్రజా క్షేత్రంలో ప్రజలకు క్షమాపణ చెప్పి తిరిగి ఎన్నికల్లో గెలిచి మండల మీట్‌కు రావాలని వస్తే అడ్డు కుంటామని హెచ్చరించారు.

# కలెక్టరేట్లోని హౌసింగ్ పీడీ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ల నిర్మాణల కార్యక్రమాన్ని చేపడుతుందని జిల్లాలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే 8561293086 అనే నెంబర్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కరించు కోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి గృహ నిర్మాణాలకు సంబంధించిన ఫిర్యాదులపై ఏర్పాటుచేసిన ఫోన్ నెంబర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీంతో హౌసింగ్ లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో కలెక్టరేట్లోని హౌసింగ్ పిడి కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ లబ్ధిదారులు సిమెంటు, స్టీలు, ఇసుక, తదితర మెటీరియల్‌కు సంబంధించిన సమస్యలపై వెంటనే కాల్ సెంటర్‌కి ఫోన్ చేసి పరిష్కరించు కోవచ్చునన్నారు. ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు అన్ని పని దినాలలో లబ్ధిదారులు ఈ నెంబర్ కు ఫోన్ చేయవచ్చునన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ ఆదర్శం, టిడిపి నాయకుల ఔదార్యం

### వరద బాధితులకు రూ.3 లక్షల నిత్యవసరాలు పంపిణీ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారీ వర్షాల ధాటికి ఏపీలో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.వరద బాధితులకు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదర్శంతో తంబళ్లపల్లె తెలుగు దేశం పార్టీ ఆరు మండలాల అధ్యక్షులు, ఇతర నాయకులు మంగళవారం రూ.3 లక్షల విలువ చేసే నిత్యావసరాలు, తిను బండారాలు పంపించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ సూచనలు మేరకు వరద బాధితులకు తమవంతు సహకారం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నిరంతరం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు భరోసానిస్తున్నారని కొనియాడారు.వారి స్ఫూర్తితో మాజీ ఎమ్మెల్యే శంకరన్న నేతృత్వంలో వరద బాధితులకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. మండలాల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ,పాలగిరి సిద్దా,ఆనంద్ రెడ్డి,నారాయణ స్వామి రెడ్డి,బి.కొత్తకోట టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ,మాజీ ఏఎంసి ఛైర్మన్ శ్రీనాథ్ రెడ్డి,నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కుడుం శ్రీనివాసులు,రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,రాజంపేట పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు నటరాజ్ నాయక్,క్లస్టర్ వై.జి.రమణ, మాజీ జడ్పీటీసీ ఈశ్వరప్ప, క్లస్టర్ చెన్నక్రిష్ణ,బయ్యారెడ్డి తదితరులు నిత్యవసర సరుకులు పంపంచడానికి సహకారం అందించారు. వీరందరిని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు అభినందించారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

### - ఎస్సై తిరుపాల్ నాయక్



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక పాపాగ్నినది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు ఎస్సై తిరుపాల్ నాయక్ వెల్లడించారు. మంగళవారం సిఐ సురేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై తిరుపాల్ నాయక్ తన సిబ్బందితో కలిసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టుకున్నారు. అనంతరం స్టేషన్ కు తరలించి సీజ్ చేశారన్నారు. ఎస్సై మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విజయవాడ వరద భాదితుల సహాయక చర్యల్లో అన్నమయ్య జిల్లా ఎస్పీ

### జిల్లా పోలీసు బృందాన్ని ముందుండి నడిపిస్తున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు





రాయచోటి, మేజర్ న్యూస్: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విజయవాడ నగరం ముంపునకు గురైన విషయం తెలిసిందే. అక్కడి ప్రజలు ఆహారం, నీరు లేకుండా ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, పోలీసు యంత్రాంగం ఒక బృందంగా ఏర్పడి గత రాత్రి హుటాహుటిన విజయవాడకు బయలుదేరి వెళ్లింది. ఈ రోజు ఉదయానికి విజయవాడ చేరుకున్న అన్నమయ్య జిల్లా పోలీసు సహాయక బృందం సహాయక చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నగరంలోని సింగ్ కాలనీ, సితార సెంటర్‌లో వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ పోలీసు సహాయక బృందంలో అన్నమయ్య జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సివిల్ పోలీసులు, ఏఆర్ పోలీసులు, హెూంగార్డ్స్ ఉన్నారు. ప్రస్తుతం ఇంకా సహాయక చర్యల్లో పాల్గొంటూ ముందుకు వెళుతున్నారు. అడుగడుగునా జిల్లా పోలీసులకు ప్రజల నుండి మన్ననలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రకృతి వ్యవసాయ కేంద్రాన్ని పరిశీలించిన ఏ.డిపియం వసంత కుమారి




వేముల మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల లోని ప్రకృతి వ్యవసాయ కేంద్రాన్ని మంగళవారం ఉదయం ఎడిపియం వసంత కుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం క్యాడర్ మీటింగ్ ఏర్పాటు చేసి మొదటగా సంభోధిని వెరిఫికేషన్ టీం కు వెరిఫై చేశారు.వేముల యూనిట్ లో రాజీవ్ రెడ్డి ఐసిఆర్‌పిఎన్‌పియం షాప్ నందు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం,దశ పర్ని కాషాయంను తయారు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయం చేయు రైతులకు ఇన్పుట్ అందిస్తాము అని,ప్రకృతి వ్యవసాయం చేసే మహిళా సంఘం లకు వారి పండించే ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి సర్టిఫికెట్ చేస్తామని అలాగే, సీడ్‌టు సీడ్ రైతులందరిని పిజిఎస్ సర్టిఫికెట్లు కొరకు లోకల్ గ్రూప్ గా తయారు చేయడం జరుగుతుంది అని అన్నారు.వేముల రైతు ఆవరణం లో 365 రోజులు కిచెన్ గార్డెన్‌ను వేయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమానికి యం టీ మార్కెటింగ్ రవీంద్ర గౌడ్,యూనిట్ ఇన్చార్జి వెంకటేష్, రామోహన్, అంజన్ రెడ్డి మరియు ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా మలేరియా అధికారి మనోరమ



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జిల్లా మలేరియా అధికారి మనోరమ పిహెచ్‌సి వద్దిరాలను సందర్శించి వైద్యాధికారుల కు సిబ్బందికి ఈ వర్షాకాలంలో వచ్చు కీటక జనిత వ్యాదులనివారణకు చేపట్టవలసిన కార్ర్యమాలు,తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను తెలియ చేసారు ,ఆసుపత్రి ప్రయోగశాలను రికార్డులను తనిఖీ చేసారు. ఈ రోజు జరిగిన ఆశ కార్యకర్తల సమావేశములో పాల్గొని వారికి కీటక జనిత వ్యాధుల పై అవగాహన, రోజు విధిగా ఇంటింటికి వెళ్లి వ్యాధుల పై నిఘా ఉంచి నివేదికలను వెంటనే తెలపాలని ఆదేశించారు. తర్వాత అదే మండల పరిధిలోని వద్దిరాల గ్రామములోని జంగమ కాలనీ వాసులను పరిశీలించి జ్వర పీడితులను పరామర్శించారు గ్రామస్తులకు కీటక జనిత వ్యాధుల గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు, తర్వాత దొడియం గ్రామము సందర్శించి ఇటీవల చికెన్ గున్యా సోకిన పూజారి. గంగులయ్య ను పరామర్శించి ఇంకా అలాంటి వారు ఉన్నారా అని ఆరా తీసి ఊరిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా కార్యాలయం ఏ ఎం ఓ వెంకట రెడ్డి ,స్థానిక వైద్యాధికారులు,వైద్య సిబ్బంది, జమ్మలమడుగు సబ్ యూనిట్ ఆఫీసర్.యన్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ వీర అంధుల ఆశ్రమంలో అన్నదానం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివేందుల పట్టణము కచేరీ రోడ్ శ్రీ వీర అంధుల ఆశ్రమం యందు మంగళవారం ప్రధాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను నిమ్మకా యల ప్రతాప్‌రెడ్డి ప్రథమ వర్ధం తి సందర్భముగా విజయమ్మ కుమారుడు మునిరెడ్డి, పులివెం దుల అర్బన్ పోలీసు కవిత దంపతులు, కుటుంభ సభ్యులు ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాత లు మాట్లాడుతూ అనాధ వృద్ధులకు ఒక పూట భోజనాన్ని అందించడం భగవంతుడు కల్పించిన అదృష్టంగా భావించడం జరుగుతుందని ప్రతి ఒక్కరిలోనూ సేవ భావం అలవర్చు కోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు అనిమేల రామమోహన్ పాల్గొన్నారు.

# ముగిసిన భాగవత పఠనం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రి పురం మండలం పైడి పాలం రిజర్వాయర్ సమీపం లావణూరు చావ్వార పల్లి మార్గంలో ఉన్నటువంటి శివ సాయి అనాధ ఆశ్రమంలో గత వారం రోజులుగా జరుగు తున్న భాగవత పఠనం మంగళవారం విజయ వంతంగా ముగిసింది. వాటిలో భాగంగా శ్రీ శివ సాయి ఆనాథఆశ్రమం ట్రస్టు ఆధ్వర్యం లో వైఎస్ఆర్ కడప అనంతపురం ఉభయ జిల్లాల భాగవత భక్త సమాజం పర్యవేక్షణలో కొనసాగింది. వివిధ గ్రామాల భాగవత పండితులు పఠనం గావించారు. శ్రీ కృష్ణుడికి పంచామృత ఆబీ సేకం పూజలు నిర్వహించార్. ఆశ్రమం చూట్టూ కలశ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగవత పండితులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వారు చావ్వరి పల్లి గ్రామానికి చెందిన వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు




జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: ఆగస్టు 30 సెప్టెంబర్ ఒకటి తేదీలలో జరిగిన సెకండ్ సౌత్ జోన్ టార్గెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ టీముకు ప్రాతినిత్యం వహించి రెండో స్థానంలో నిలిచిన విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మా రెడ్డి విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ మాట్లాడుతూ స్వజ్యోతి స్కూల్ విద్యార్థులు రంగ నిఖిలేష్, నాసిర్, జయ చరణ్ తేజ, లను ఉద్దేశించి వీరు సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా మిగతా విద్యార్థులందరూ జీవితంలో ముందుకు సాగాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుల్లోనే కాకుండా ఆటల్లో కూడా ప్రతిభ చాటాలన్నీ మన రాష్ట్రానికి మంచి పేరు తెచ్చి రాబోవు కాలంలో దేశానికి ప్రాతినిత్యం మహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పి ఈ టీ ,లు షాహిన్ , సంజీవ్ , విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లిపంట నమోదు అయిన ప్రతి రైతు ఈ కే వై సి వేలిముద్ర తప్పనిసరి

### లింగాల మండల వ్యవసాయధికారి రమేష్



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని రైతులకు తెలియజేయడం ఏమనగా మండలంలో ఈ ఖరీఫ్ 2024 లో సాగు చేసిన ప్రతి పంటకు సంబంధించి పంట నమోదు చేసుకోవాలని అలాగే పంట నామోదు అయిన ప్రతి రైతు కూడా సంబంధిత రైతు సేవ కేంద్రంలో ఇకేవైసి వేలిముద్ర వేసి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి రమేష్ రైతులకు వివరించారు.మంగళవారం బోనాల, కామసముద్రం పెద్దకూడాల రైతు సేవ కేంద్రం పరిధిలో జరుగుతున్న పంట నమోదుతో పాటు ఇ కే వై సి జరుగుతున్న పని తిరును అయన పరిశీలించడం జరిగింది. పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదుతో పాటు ఇకేవైసి కూడా తప్పనిసరి చేసుకోవాలని రైతులకు తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, మరియు పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు రైతులు అర్హులైవుతారని తెలియచేసారు. అలాగే పంట నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలనీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది జగదీష్, మౌనిక, హరిత,మరియు రైతులు పాల్గొన్నారు.

### వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండలంలోని నందిమండలం గ్రామంలో రైతులు సాగుచేసిన వరి పంట పొలాలను మంగళవారం పెండ్లిమర్రి వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వరి పంటకు కాండం తొలిచే పురుగు ఆశించిందని దాన్ని నివారించేందుకు ప్రోఫినోపాస్ ఒక లీటరుకు రెండు ఎంఎల్ 19, 19, 19 ఒక లీటర్ కి 10 గ్రాములు కలిపి పిచికారి చేయాలని ఇలా పిచికారి చేయడం వలన కాండం తోలచుపురుగును నివారించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు గణేష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐ చిరంజీవిని కలసిన సిపిఐ నాయకులు



కలసపాడు, మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని సిపిఐ అనుబంధ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్,సహాయ కార్యదర్శి నారాయణ, డీహెచ్‌పీయస్ నాయకులు, చిన్నప్ప, మహామద్,బాషా,పేరయ్య, నాగేశ్వరరావు,యాకోబు, అబ్రహాము, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా సిఐని కలిసిన పరమేష్ యాదవ్




అట్లూరు, మేజర్‌న్యూస్ : బద్వేల్ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాగభూషణం యాదవ్ ను మంగళవారం అట్లూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పరమేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పండ్లు, బొకే అందజేసి శాలువాతో సన్మానించారు సిఐని కలిసిన వారిలో కూటమి నాయకులు కాసల టైలర్ ఐవారయ్య, సిగే. రవి తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా పై అవగాహన

### డాక్టర్ శాంతి కుమార్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నగరిగుట్ట వైద్యాధికారి డాక్టర్ స్నేహ ప్రత్యూష్య, డాక్టర్ శాంతి కుమార్ ఆద్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్త పూతలు తీయు విధానం గురించి, వెక్టర్ కంట్రోల్, మరియు ఫ్రైడే – డ్రైడై గురించి అరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ శాంతి కుమార్ మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే మరియు దోమలు నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి, గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని డాక్టర్: శాంతి కుమార్ అన్నారు.ఈ కార్యక్రమములో మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య. డి.పి. యమ్.ఓ. సుబ్బారెడ్డి. ల్యాబ్ టెక్నీషియన్ సంపత్, సురేష్ పాల్గోన్నారు.

## శ్రావణమాసం చివరి రోజున అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని పెద్దపసుపుల మోటులో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రావణ మాసం చివరి రోజు పురస్కరించుకొని స్థానిక ఆంజనేయ స్వామి భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో అర్చకులు అభిరామ్ స్వామి ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు పంచామృత అభిషేకం అనంతరం నాగవల్లి పూజ నైవేద్యం వచ్చిన భక్తాదులకు మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆలయం ముందు భజన కార్యక్రమం నిర్వహించి దైవభక్తి పాటలతో భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు దాదాపు 2000 మందికి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి రోజున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని భావించి ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తాదులు చుట్టుపక్కల గ్రామ ప్రజలు చుట్టుపక్కల కాలనీ వాసులు మహిళా భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## గుండెపోటుతో మామిడి నారాయణమ్మ మృతి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం సోమశిల ముంపు గ్రామమైన రంగంపల్లి, చెన్నేపల్లి గ్రామానికి చెందిన బద్వేల్ ఐటిఐ కరస్పాండెంట్ మామిడి శ్రీనివాసులు రెడ్డి మాతృమూర్తి మామిడి నారాయణమ్మ (73) వయస్సు సోమవారం అనారోగ్యంతో కడప నగరం హెూలీ స్టిక్ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందారు సమాచారం తెలుసుకున్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి అమెరికా నుండి చరవాణిలో నారాయణమ్మ మృతికి గల కారణాన్ని ఐటిఐ కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డిని అడిగి తెలుసుకొని సంతాపం తెలిపి ఆయనకు మనోధైర్యాన్నిచ్చారు అంత్యక్రియల్లో పోతిరెడ్డి రెడ్డయ్య, భాగ్యమ్మ, మామిడి ఎల్లారెడ్డి, చెన్నారెడ్డి, సింగన శ్రీనివాసులు రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, నర్సారెడ్డి భారీ ఎత్తున బంధువులు శ్రేయోబిలాషులు పాల్గొన్నారు.

